# చిత్రమాలిక

## పంతులు-శాస్త్రి

## సమస్య

మే నెల రెండోవారం; ఎండలు విపరీతంగా మండి పోతున్నాయి; ఏ రోజు కారోజు మధ్యాహ్నపు ఎండ బాధను భరించలేక, ఇవాళ ఇంత ఎండ కాసింది, సాయంకాలం తప్పక వాన పడుతుందని ఆశించడం జరుగుతూంది. ఆశించి నట్టుగానే సాయంకాలం అయేసరికల్లా కొద్దిగా మేఘాలు కమ్ముకోడం, ఇక తప్పక వానపడుతుందని ఎంతో ఆత్రుతగా ఎదురు చూడ్డము మాత్రమే మిగిలేది. వేళకు ఎక్కడి నుండో గాలివచ్చి, కమ్ముకొన్న మేఘాలను చెల్లాచెదరుచేసి పారవేసేది. మహా అయితే ఆ సంరంభంలో ఒక రెండు చినుకులు పడేవి; వాటివలన భూమి చల్లబడక పోవడం అటుండగా రాత్రి ఉక్క మరీ ఎక్కువై బాధగా ఉండేది.

సర్వీసు ఎక్కువగా ఉన్నంతకాలం ఎప్పుడు 'యాభై' అయిదేళ్లు నిండుతాయా, ఎప్పుడు రిటైరయి హాయిగా విశ్రాంతిగా జీవితం గడుపుతామా అనిపించేది. కాని, తీరా వేళకి రిటైరు కావలసి వచ్చేసరికి మరొక్క రెండుమూడేళ్లు ఉద్యోగంలో ఉంటే ఎంత బాగుంటుంది అనిపించింది. చాలా తాపత్రయం పడినమీదట ఎలాగో ఒక సంవత్సరం ఉద్యోగం పొడిగింపు జరిగింది—

సంవత్సరాంత పరీక్షలు - మార్కులు - పరీక్షా ఫలితాలు ఈ గొడవలతోటే పెండటి కాలం ఆఖరువరకూ గడిచిపోయింది. ఇంక ఉన్నదల్లా మరొక నెలా పదిరోజులు విశ్రాంతి. సెలవుల్లో ఇక్కడికీ అక్కడికీ చాలాచోట్లకి వెళ్లాలనుకొన్నాను గాని, ఎండల్లో ప్రయాణం అంటే జడిసి, నేను వెళ్లడానికి బదులుగా పిల్లల్నే ఇక్కడకు రమ్మని రాశాను. వాళ్ళింకా రావడానికి వారం పదిరోజులు పట్టవచ్చును. ప్రస్తుతానికి నేనూ మా శ్రీమతీ మాత్రమే ఇంట్లో ఉంటున్నాము.

మధ్యాహ్నం భోజనం అని పేరేగాని, బాగా ఎండెక్కిన తరవాత భోజనం చెయ్యడం కష్టంగా ఉంటుందని, పదిగంటల లోపునే భోంచెయ్యడం, ఆ వెంటనే ఒక్క గంట చిన్న కునుకుతియ్యడం, లేచి మధ్యాహ్నం మూడుగంటలవరకూ భారతం చదువుకోడం, కాఫీతాగి, ఎలాగో అయిదు గంటలవరకూగడిపి, క్లబ్బుకివెళ్ళి ఎనిమిది గంటలవరకూ కూర్చొని, వచ్చి భోంచేసి, పేపరుచదువుతూ పడుకోవడం — ఇదీ ప్రస్తుత దినచర్య—

మధ్యాహ్నం మూడు దగ్గరగా అవుతూంది. భారతం సభాపర్వం చదువుతున్నాను. మా ఆవిడ ఏనాడో సత్యాగ్రహం రోజుల్లో ప్రారంభించి, ఇప్పటివరకూ సాగిస్తూన్న అలవాటుప్రకారం రాట్నం మీద దారం తీస్తుంది. రెండున్నర దాటాక కాఫీ పెట్టడానికి లేస్తానందికాని చదువుతున్న ఘట్టం చాలా రసవంతంగా ఉండడం చేత చేసే కాఫీకి తొందర్లేదు కూర్చొమన్నాను.

అటువంటి సమయంలో వచ్చాడు బ్రహ్మానందం.

బ్రహ్మానందం నా చిన్ననాటి స్నేహితుడు.

ఇంటర్మీడియేటువరకు కలిసే చదువుకున్నాము. తరవాత అతను చదువుమాని ఉద్యోగంలో ప్రవేశించాడు.

ఆ తరవాత మాకు అట్టే కలియడానికి సావకాశాలు లేకపోయాయి. ఈమధ్యనే సుమారు రెండేళ్ళయింది అతను రిటైరయి వచ్చి ఈ ఊళ్లో ఒక చిన్న ఇల్లుకొనుక్కొని ఒక్కడే ఉంటున్నాడు. భార్యపోయి అప్పుడే సుమారు పదేళ్ళయిందట.

వచ్చే కొద్ది జీతంతోనే కొడుకులందరికీ బి. ఏ. వరకు చదువులు చెప్పించాడు. కూతుళ్ళకి ఒకమాదిరి మంచిసంబంధాలే చేశాడు.

రిటైరయినతరవాత వచ్చిన ప్రావిడెంటు ఫండుతో అదివరకుచేసిన అప్పులు తీర్చాడు; ఆఖరికూతురు పెళ్లి చేసేశాడు. మిగిలిన అయిదు వేలతోనూ ఒకమాదిరి నాగరీకమైన కట్టడమైన ఇల్లు కొన్నాడు.

> "చూడు బ్రహ్మానందం! ఇప్పటికప్పుడే నువ్వు ఎన్నో సంవత్సరాలుగా ఈమజిల్సుకింద డబ్బు తగలేస్తున్నావు. అందులో ఎన్నవ వంతయినా నీకు బహుమతుల రూపంలో వచ్చిందా? అదృష్టం ఒక్కమారుగా ఆకాశం మీంచి ఊడిపడాలనుకునేకంటె మన ఖర్చులోనే పొదుపుగా ఉండడం నేర్చుకుంటే...."

# ★ చిత్రమాలిక ★

ముగ్గురు కొడుకులూ అన్నారు, నీకెందుకు నాన్నా వేరే ఉండటం, మా దగ్గర నీయిష్టం వచ్చినచోట ఇష్టం వచ్చినన్నాళ్లుంటే సరిపోదా?' అని. సరే, వాళ్ళమాట ఎందుకు కాదనాలని ఒక ఆరునెలలపాటు ముగ్గురు కొడుకులదగ్గరా ఉండి వచ్చేడు; ఆ వరసనే ముగ్గురు కూతుళ్లదగ్గరా మొత్తం ఒక రెండు నెలలుండి వచ్చేడు. తరవాత, అతివరకు తను ఇంట్లో అద్దెకున్న వాళ్లచేత ఖాళీ చేయించి వేరే ఉండడం మొదలు పెట్టేడు. కొడుకులకు ఖండితంగా రాసేసేడు. 'నేను వచ్చి మీ ఎవ్వరిదగ్గరా ఉండటమన్నది మీకూ నాకూ కూడా సదుపాయం కాదు. మీరు ఒక్కొక్కరూ నెలనెలా ఇరవై రూపాయలచొప్పున పంపిస్తూఉంటే నాకు హాయిగా సరిపోతుంది. నేను ఉద్యోగం చెయ్యడానికంటే ముసలివాణ్ణని లెక్క వేసేరుగాని నా కింకా శరీరదార్ఢ్యం సడలి పోలేదు — ఎప్పుడో నాకు వీలున్నప్పుడు వచ్చి మిమ్మల్ని చూసి పోతూఉంటాను."

అతనికొడుకులుకూడా జాగ్రత్తగలవాళ్లే. ప్రతినెలా క్రమం తప్పకుండా జీతం అందగానే మనియార్డరు చేస్తారు. ఎప్పుడయినా అంత చిరాకుగా ఉంటే ఒక అయిదో పదో తగ్గించి అయినా పంపేవారుగాని అసలే మానేసేవారు కారు. అసలు బ్రహ్మానందానికి మామూలుగా కొడుకులు పంపే అరవై రూపాయలూ అవసరంపడేవి కావు. ఎప్పుడయినా ఏదైనా అగత్యం వస్తుందని మిగిలింది సేవింగ్స్ బేంకులో వేసి ఉంచుకొనేవాడు.

అతనికి తగినవాడే, గవర్నమెంటులో బంట్రోతుపనిచేసి, రిటైర్ అయిన రామస్వామి అనే మనిషి దొరికాడు. అతనికి డబ్బును గూర్చిన ఆశ అట్టేలేదు. కొడుకులందరూ ఏవోపనులు చేసుకొంటున్నారు. తనకు ఏదో కాలక్షేపం కావాలి.

ఇద్దరూ కలిసి బ్రహ్మానందం ఇంటిచుట్టూ పూలమొక్కలూ పళ్ళమొక్కలూ నాటి పెంచడంలో తన్మయానందం పొందుతారు పసిపిల్లల్లాగ—

బ్రహ్మానందం తనవంట తానే చేసుకొనేవాడు. మధ్యాహ్నం ఒంటిగంటకుగాని భోజనం చేసేవాడు కాడు. మళ్ళీ రాత్రి ఎనిమిదిగంటలకి ఏదో ఫలహారంచేసి ఇన్ని పాలు తాగి పడుక్కునేవాడు—రామస్వామి కూడా సరిగా అతను భోజనంచేసే వేళప్పుడే వెళ్లి భోంచేసి వచ్చేవాడు—

రాత్రి అతను ఏదో చదివి చెప్పుతూ ఉండేవాడు. రామస్వామి అతనికి నిద్రవచ్చే పర్యంతం కాళ్లు పట్టి పడుకొనేవాడు.

అన్ని అంశాలలోనూ అతి నియమబద్ధంగా, ఏ దురలవాటూ లేకుండా ఉండే బ్రహ్మానందానికి ఏదయినా దుర్వ్యసనం అంటూ ఉంటే అది పజిలుకింద డబ్బు తగలెయ్యడమే—

ఏవో మూడు నాలుగురకాల పజిల్సుకి కడుతూ ఉండేవాడు. నెలనెలా ఏ పదో పదిహేనో వాటిక్రింద ఖర్చుపెడుతూ ఉండేవాడు.

నేను ఎప్పుడయినా స్కూలునుంచి ఇంటికివస్తున్నప్పుడు దార్లో వాళ్ళింటిదగ్గర కాస్సేపు ఆగేవాణ్ణి.

ఇద్దరూ తోటపనిచేస్తూనో, పజిల్సుసాల్వ్ చేస్తూనో కనిపించేవారు. వెళ్ళి వెళ్ళడంలో నన్ను సలహాలడగడం ప్రారంభించేవారు.

నేనొకనాడు అడిగేను—! "తోటపనిలో అయితే మీ రామస్వామి ఘటికుడే కావచ్చునుగాని, పజిల్సు సాల్వ్ చెయ్యడంలో కూడా నీకు అతని సలహా పనికి వస్తున్నాదా?"

"నీకు రామస్వామి అంటే సామాన్యుడుగా కనిపిస్తున్నాడు కాబోలు — చిన్నతనంలో అతనేగాని ఇంగ్లీషు చదువుకొని ఉంటే, ఎంతవాడయి ఉండునో, నేను తెలుగులో అర్థంచెప్పితే చాలును, అతను ఎంతబాగా ఆలోచిస్తాడనుకొన్నావు. ఒక్కొక్కప్పుడు నేను పట్టుదలకొద్దీ అతను చెప్పినమాట కాదని నేననుకొన్నమాటే వేస్తాను. నిస్సందేహంగా అతను చెప్పినదే రైటయి ఊరుకొంటుంది. ఇప్పటికలా అధమం అరడజను మార్లయినా జరిగింది."

"అంచేత, ఇప్పుడు అతని సలహా నేనమ్ముకుంటున్నావన్నమాట?"


"లేదు; ఇద్దరంకలిసి ఆలోచించి, ఒక నిర్ణయానికి వస్తున్నాము."

ఇదీ బ్రహ్మానందం పరిస్థితి.

మధ్యాహ్నం మూడుగంటలవేళప్పుడు బ్రహ్మానందం వచ్చేడంటే అతను వచ్చిన పనేమిటో నాకు వెంటనే తెలిసిపోయింది. కాని, వచ్చీరావడంతోనే వ్యవహారం మాట్లాడ్డం బాగుండదని "రావోయి, బ్రహ్మానందం! రా కూర్చో; ఎండలు మహా తీవ్రంగా ఉన్నాయి; పడుక్కుంటే చెమటతో తడిసిపోడమేగాని, నిద్రపట్టదు. అందుచేత భారతం చదువుకుంటున్నాను."

"నిద్రపట్టకపోయినా పక్కమీద అటూ ఇటూ దొర్లేకంటే భారతం చదువుకోడం చాలా మంచిపని... నేను...కొంచెం పని మీద వచ్చేను."

"సర్లే దానికేం, కాస్త కాఫీతాగి వెళ్దువుగాని, అందాకా నువ్వు కాస్సేపు చదవకూడదూ? నేను ఏదో చదువుతానుగాని, నీవంటి సంగీతజ్ఞానం ఉన్నవాడు రాగయుక్తంగా... [illegible] చదివితే మరీ బాగుంటుంది. ఏమి


కేశాలను కేశ సౌందర్యాన్ని
కాపాడు ఔషధము.
కేశవర్ధని



ఉదయాన్నే ఉపయోగించుటచే చుండును పోగొట్టి దిన మంతా ప్రకాశవంతముగా ఉంచును. పసితనంనుంచి వాడి జీవితమంతా కేశసౌందర్యం పొందండి. యిక తలలో దురద పుట్టదు. కేశాలు రాలవు. అకాలంలో నెరియుటమాన్పి, కేశములకు ఆరోగ్యం చేకూర్చండి.
కేశవర్ధనితో కేశములను వృద్ధిచెయ్యండి.
కేశశుభ్రతకు, సువాసనకు షాంపూ వాడండి
కేశవర్ధిని అ. 14; షాంపూ అ. 14; పోస్టేజి అదనం. అన్నిచోట్లా లభించును
కేశవర్ధని ప్రాడక్ట్సు, కోయంబత్తూరు,
నేషనల్ సేల్సు & సర్వీసెస్ (నదరన్) లిమిటెడ్ ఎకింగ్ హాంపేట, బెజవాడ No 2.

కవిత్వం రాసేరయ్యా, నన్నయ్యగారు! ఇటువంటి కవిత్వం చదువుతున్నప్పుడే 'నా ఋషిః కురుతే కావ్యమ్' అన్న సూక్తిలోని సత్యం గోచరిస్తుంది. చదువుతావా?"

చదవడానికేముంది గాని, నేను అవతల పోస్టాఫీసుకి వెళ్ళవలసి ఉంది. ఏం చేశాడో మా చిన్నవాడు ఈ నెలకూడా పంపలేక పోయాడు. గత నెల మా రెండవపిల్లా అల్లుడూ ఈ దారిని వెళ్తూ ఇక్కడ దిగేరు. వాళ్ళకి బట్టలూ అవీ కొనడంతో నా దగ్గరున్నది కాస్తా అయిపోయింది. అయినా మరొక వారం రోజుల్లో మా పెద్దవాడి దగ్గరనుండి మనియార్డరు వస్తుంది తప్పకుండా, రాగానే...

"సరే, సరే, దానికేంలే, ఇప్పుడు ఎంతయితే సరిపోతుంది? ఒక ఇరవై చాలుననుకుంటాను."

"ప్రస్తుతానికి ఒక పదే చాలును గాని, ఇరవై ఇయ్యి; మావాడు పంపగానే...

"మీవాడు పంపగానే కాకపోతే, నీకు పజిలు డబ్బు వచ్చిన తరువాతనే ఇయ్యి; ఇప్పుడే ఇమ్మంటానా? కాస్త కాఫీ తాగి వెళ్ళకూడదా?"

"నాకు ఇటువంటి సమయంలో కాఫీ తాగడం అలవాటులేదు. అసలు నేను భోజనం ఒంటిగంటకి చేస్తాను. అయిదు గంటలకి గాని కాఫీ తాగను - పోస్టాఫీసుకి వేగం వెళ్తే మంచిది."

రెండు పదిరూపాయలనోట్లు తెచ్చి యిచ్చాను.

ఇస్తూ కాస్త హితబోధ చెయ్యకుండా ఉండలేకపోయాను.

"మామా, బ్రహ్మానందం! నీకొడుకులూ, కూతుళ్ళు, మనవలూ, మనవరాళ్ళు - వీళ్ళంతా ఉన్నారు. వాళ్ళలో ఎవరికి కానీ, ఈ నెలనెలా నువ్వు ఖర్చుచేసే పది పదిహేను ఎంతగా ఉపయోగించగలవో, ఎంతటి ఆనందం చేకూర్చగలవో ఆలోచించను. ఇప్పటికప్పుడే నువ్వు ఎన్నో సంవత్సరాలుగా వీటికింద డబ్బు తగలేస్తున్నావు. అందులో ఎన్నిసారయినా నీకు బహుమతుల రూపంలో వచ్చిందా? అసలు ఒక్కమారుగా ఆకాశంలోంచి ఊడిపడాలనుకోవడంకంటె మనఖర్చు వెచ్చాలలోనే పొదుపుగా ఉండడం నేర్చుకుంటే...

"ఈమాటలన్నీ నాకు నేనే ఎన్నోమార్లు చెప్పుకొన్నవే. అయితే నేను నా స్వల్ప జీతంలో నాకు నాటికి అవసరమయిన ఎన్ని సుఖాలనూ, సదుపాయాలనూ త్యాగం చెయ్యబట్టి వాళ్ళను ఇంతవాళ్ళను చేసేనో ఆ భగవంతుడికే తెలుసును. కాకపోయినా నేను నా భోజన భాజనాదులకింద, ఇంతకంటె ఎంతగానో ఖర్చు పెడుతుంటే ఎవ్వరూ ఏమీ అనరు. అనుకోరు. నాకు ఏ ఇతర వ్యాసంగమూ ఇవ్వలేని మానసిక తృప్తినీ, పరిశ్రమను విశ్రాంతినీ ఇస్తున్నదిది - అంతేకాదు, నాకేమో నమ్మకం ఉంది, ఎప్పటికయినా ఏదో ఒక పెద్ద బహుమతి వచ్చి తీరుతుందని - మరి నే వస్తాను... మావాడు పంపగానే వారం పది రోజుల్లో నీ డబ్బు నీకిచ్చేస్తాను"...

అన్న ప్రకారం వారంరోజులనాటికి రామస్వామి చేత ఇరవై రూపాయలు పంపించాడు -

కాలం గడిచిపోతూంది -

నా ఉద్యోగపు సాగింపు కాలంకూడా పూర్తి అయింది. ఏం చెయ్యడానికీ తోచక, నిర్వ్యాపారంగా కూర్చోడానికి ఇష్టపడక తంటాలు పడుతున్న సమయంలో ఎవరో పుస్తకాలకంపెనీవాళ్ళు పేజీకి రూపాయి చొప్పున ఇస్తామంటూ ఏవో పాఠ్యపుస్తకాలు రాయమన్నారు - వాళ్ళిచ్చే ప్రతిఫలంమాటకంటెకూడా, ఏదో సార్థకమయిన పని దొరికిందన్న సంతోషంతో న్యాయంగా పడవలసినదానికి పదింతలు శ్రమపడి, రాసినదే పదిమార్లు సాపురాసి రోజంతా పనిలో మునిగి తేలుతున్నాను -

ఇటువంటి సమయంలో ఒకనాటి మధ్యాహ్నం మా శ్రీమతి వార్త తీసుకొనివచ్చింది.

"మీ కెంతసేపూ మీ పుస్తకాలగోలకమే - బ్రహ్మానందం గారికి పాతిక వేల రూపాయలు వచ్చేయట"

నేను కొంతసేపు నమ్మలేకపోయాను —

ఊరంతా అప్పుడే గుప్పుమని పోయిందనీ ఇందులో ఏమీ సందేహం లేదనీ మా శ్రీమతి నమ్మకం కలిగేలా చెప్పింది —

అయినా ముందతని కంకణానికి అత్త మెంగుకని, నేనే కాఫీ తాగి బయలుదేరేను.

వెళ్ళేసరికి వాతావరణం ఎప్పటిలాగే ఉంది పాతిక వేలు హఠాత్తుగా వచ్చిపడిన కళ ఎక్కడా గోచరించలేదు.

బ్రహ్మానందం, రామస్వామి ఇద్దరూ తోటపనిలో నిమగ్నులయి ఉన్నారు.

తాను వేసి పెంచిన సపోటాచెట్టు కాపు పట్టింది బంగినపల్లి మామిడిచెట్టు. ఇంకా బాగా చిన్నదే — ఒక పాతిక కాయలకంటె ఎక్కువ లేవు. కాయలన్నీ పరువుకి వచ్చేయి —ఒక రెండు చెట్టునే పండిపోయాయి వాటిని కోయడపు ప్రారంభోత్సవపు హడావుడిలో ఉన్నారిద్దరూ —

నన్ను తోటపరించి తన్మయత్వంతో చెప్పే కబుర్లు వినే ఓపిక లేకపోయింది నాకు.

సూటిగా ప్రశ్నించాను. అదేమంత ముఖ్యమయిన విషయం కానట్టే, మొదటి బహుమతి వచ్చినట్టు టెలిగ్రాము వచ్చిందనీ, పది పదిహేను రోజుల్లో చెక్కు రావచ్చుననీ చెప్పి, మళ్ళీ తమ తోటను గూర్చిన ప్రశంసలో పడ్డారు.

> "నేనెందుకు బ్రతికిఉన్నాను?" అనే శీర్షికతో ఒక కవి ఒక పద్యం వ్రాసి ఒక పత్రికకు పంపాడు.
>
> తిరుగు టపాలో అది తిరిగి వచ్చింది. దానికి జతపరచిన చీటీలో ఇలా ఉంది: "మీ పద్యం మాకు నచ్చక అచ్చు వెయ్యటంలేదు. కాగా, మీ ప్రశ్నకు మా జవాబు:- మీరు ఈ పద్యాన్ని స్వయంగా పట్టుకొచ్చి ఇవ్వకుండా టపాలో పంపారు కాబట్టి."

బంగినపల్లి మామిడిపండు ముక్కలూ, తమ కృషి ఫలితమయిన ఎర్రఅరటిపళ్ళూ తినందే కదలనియ్యలేదు నన్ను — నేను వాటిని తింటూ యథాశక్తి అతని అదృష్టానికి సంతోషాన్ని వెలిబుచ్చి బైటపడ్డాను.

ఇంత కాలం నిరంతరం పరిశ్రమించి పొందలేని డబ్బును, ఎన్నడూ ఒక్కమారుగా స్వంతమని కళ్ళజూడనంత డబ్బును అతి సునాయాసంగా అతను సంపాదించగలిగేడంటే, అతడు నా స్నేహితుడే అయినప్పటికీ సంతోషంకంటె ఈర్ష్యే మాత్రమే ఎక్కువగా కలిగిందనాలి. ఆరు నెలలాయి ఈ పుస్తకాల రచనతో సతమతమవుతున్నాను; ఇంతా చేసి వీటివల్ల వచ్చేది మూడు నాలుగు వందలకంటె ఎక్కువలేదు - లక్షమందిలో ఏ ఒక్కడికో తప్ప అవకాశం ఉండదని తెలిసీ, ఏమో ఆ ఒక్కడూ మనమే కాకూడదా అన్న భ్రాంతితో, నెలకి అయిదు రూపాయలకంటె ఎక్కువ ఖర్చు పెట్టకూడదన్న నిశ్చయంతో పజిల్సు సాల్వుచేసే ప్రయత్నంలో పడ్డాను.

బ్రహ్మానందానికి మొదటి బహుమతి వచ్చిందని విని అప్పటికింకా నెల్లాళ్ళకంటె ఎక్కువ కాలేదు.

ఒకనాడుదయం నేను రాసిన పుస్తకం పబ్లిషర్సుకి పంపించడానికి కవరు అదీ తయారుచేస్తూ ఉండగా వచ్చాడు బ్రహ్మానందం.

# ★ చిత్రమాలిక ★

అతను వచ్చి కూర్చొని, "నీపని కానీ, తరవాత నే మాట్లాడుకొంధా"మన్నాడు.

సంగతి ఇది - అతని కొడుకులూ కూతుళ్లు అందరూ వచ్చి కూర్చున్నారు - తనకేమో ఇల్లు ఇల్లులా కనిపించడంలేదట. వాళ్లలో వాళ్లకు పరస్పరం ద్వేషం, అనుమానం, కోపం—

ఈ హఠాత్తుగా వచ్చిపడిన పెన్నిధి ఎక్కడ తమకి కాకుండా పోతుందో అని - అందరూ తనను వచ్చి తమదగ్గర ఉండమని బలవంత పెట్టేవాళ్ళనట—

ఎవరిమటుకు వాళ్లు తమకి ఉండే ఇబ్బందులూ, డబ్బు కావలసి వచ్చిన అవశ్య పరిస్థితులు చెప్పకొని, అందరిలోకీ తామే అర్హతములయినట్టుగా నమ్మింపజెయ్యాలని తాపత్రయమట!

అతనికి వచ్చిన ఈ చిక్కులకి నాకు ఒకమూల విచారం కలుగుతూఉన్నా ఇంకొకమూల సంతోషం కలక్కపోలేదు. డబ్బు డబ్బు డబ్బు అని అఘోరించడమేగాని ఎంత డబ్బు వచ్చినా తృప్తిఉండదు; మనస్సుకి శాంతి విశ్రాంతి ఉండవు అనే పుల్లద్రాక్షపళ్ళ వేదాంతం కొంతపని చెయ్యక పోలేదు.

నేను ఏ వేదో కుంటిసలహాలు చెప్పకపోలేదు - కాని, అతను వాటిని లక్ష్యపెట్టినట్టు లేదు - విశ్రాంతిగా కూర్చొని ఆలోచించుకొందికే మా యింటికి వచ్చినట్టుంది - తన అలవాటుకి విరుద్ధంగా ఆ వేళ ఆ సమయంలో నేనిచ్చిన కాఫీతాగి అలా పదకొండు గంటలవరకు మాట్లాడకుండా కూర్చున్నాడు.

మరి వారంరోజులనాడు నేను క్లబ్బుకి వెళ్తోంటే పిల్చాడు - ఇల్లు వెనకటి మాదిరిగానే ఉంది; రామస్వామి తనూ ఈమధ్యనే మనవలూ మనుమరాళ్లూ పాడుచేసిన తోటని ఖరీదుచేసుకొంటున్నారు—

నే వడక్కుండానే బ్రహ్మానందం చెప్పాడు—

"ఆ వేళ మీ యింటికివచ్చి కూర్చొని ఆలోచించడం చాలా మంచి పనయింది. సమస్య అతిసులువుగా పరిష్కారమయి పోయింది—"

డబ్బువచ్చినా ఇబ్బందులు తప్పలేదని కాస్తంత తృప్తికరంగా ఉన్న నాకు అదేమిటో లాగనిపించింది. అంత సులభంగా సమస్య పరిష్కారమయి పోయిందంటే - నిజంగానే పరిష్కారమయి ఉండాలి; లేకపోతే, కూతుళ్లు, కొడుకులూ అంతా ఎందుకు వెళ్ళిపోతారు?

ఏదో అనకపోతే బాగుండదని, "అయితే నేను చెప్పినట్టు అందరికీ సమానంగా పంచిపెట్టేవా, కూతుళ్ళకి కొంచెం తగ్గించేవా?"

"ఎవ్వరికీ ఏమీ ఇవ్వలేదు"

"అయితేమరి సమస్య ఎలా పరిష్కారమయింది?"

"అక్కడే ఉంది గమ్మత్తు: ఆ వేళ మీ యింట్లో కూర్చొని ఆలోచించానా, ఆమధ్యాహ్నమే వెళ్లి బేంకులో అంతా ఫిక్సడు డిపాజట్టు చేసేసేను"

"అయితే మీపిల్లలేమీ అనలేదూ?"

"లోపల ఏమైనా అనుకున్నారేమోగాని బైటికి ఏమీ అనలేదు. అంతేకాదు. తమకి కాకపోయినా, మరొకళ్ళకి దక్కపోలేదు కదా అని అందరికీ సంతోషంగానే ఉంది. బేంకు వాళ్ళిచ్చేవడ్డీ నెలనెలా వచ్చేలాగ ఏర్పాటుచేసుకొన్నాను. సుమారు నూరు రూపాయలువస్తుంది. ఇదివరకు మావాళ్లు నాకు నెలనెలా పంపించేది పంపించవక్కరలేకపోవడమే వాళ్లకి మిగులు—

"బాగానే ఉందిగాని ..."

"నాకు తెలుసును, వాళ్లు నేను ఎప్పుడిదంతా విడిచిపెట్టి వెళ్లిపోతానాఅని కోరుకుంటూ ఉంటారని...కాని, అసలు నేను మాత్రం కోరుకొంటున్న దేమిటి, ఇలా బలంగా, శారీరకంగా ఒకళ్ళమీద ఆధారపడకుండా ఉన్న సమయంలోనే అనాయాసంగా వెళ్ళిపోవడంకంటె కోరుకోదగినదేముంటుంది. అసలిప్పుడు నేను మరి పజిల్సుకి కట్టడంకూడా లేదు తెలుసునా!

"నిజమే? అందులోనూ ఇంత పెద్ద బహుమతి వచ్చేక—"

"ఇదివరకల్లా బైటికి ఎలాఉన్నా లోపల పిల్లలు పాపలూ అనుభవించవలసిన డబ్బును దుర్వినియోగంచేస్తున్నానన్న బాధఉండేది. అయితే, ఎంతో కొంత, అధమం నేను ఖర్చుపెట్టిన పాటైనా తిరిగివస్తే చాలునని పించేది—ఇప్పుడు మరి ఆ విచారం లేదు. నాఖర్చులూ మునపట్లాగే ఉన్నాయి. నెలనెలా అంతో ఇంతో మిగులుతోంది. అయితే "ఇప్పుడీ మిగుల్తున్న డబ్బుని ఎవరికింద ఎంతఖర్చు పెట్టడమా అన్న సమస్య ఇంకా పరిష్కారం కాలేదనుకో"

భగవంతుడు నాకూ మిగిలిపోయిన డబ్బును ఎలా ఖర్చుచెయ్యడమా అన్న సమస్యను కలిగిస్తే ఎంతబాగుండును. ★

బంగారమ్మ రవ్వల ఉంగరం చేయించుకుంది.

మధ్యాహ్నం, కబుర్లకొచ్చిన అమ్మలక్కలెవరూ 'ఉంగరం కొన్నారా' అని అడగలేదు. తనంతట తను చెప్పడం ఆవిడకు ఇష్టంలేదు.

"అబ్బ. ఉక్కపోస్తోంది బాబూ. ఈ రవ్వల ఉంగరం తీసిపారేస్తా" అందావిడ హఠాత్తుగా.




## క్రొత్తగా ప్రవేశపెట్టబడినవి

అందము, పటిష్టముగల ఉక్కు కుర్చీలు.

సరసమైన వెలలో కొనుటకు మమ్ము సంప్రదించండి.

వివరములకు వెంటనే వ్రాయండి:

**లల్లారాం అండ్ కో,**

వెలగలేటివారి వీధి, : : విజయవాడ - 1.

"క్రాంతి పోటూస్. మారుతీ సినిమా ఎదురుగా".



## అధైర్య పడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టరు రత్నం సన్స్,

(Estd 1904)

మలకపేట బిల్డింగ్సు-హైద్రాబాద్-2.

(దక్కన్)